TIMES OF VARTHA (21-04-2025)_times of varha main (13-2).qxd 4/21/2025 6:18 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 21 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 268 పేజీలు 08 వెల : 6/-


## హైదరాబాద్‌లో
# ఎకో టౌన్..

### జపాన్ సంస్థలతో తెలంగాణ ఒప్పందం

జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పర్యావరణహిత కిటాక్యూషు నగరాన్ని సందర్శించింది. హైదరాబాద్‌లో ఎకో టౌన్ ఏర్పాటుకు జపాన్‌కు చెందిన ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ రంగాల్లో భాగస్వామ్యం పంచుకుంటుంది. కిటాక్యూషు సిటీ మేయర్ కజుహిసా టేకుచితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు అధికారులు భేటీ అయ్యారు. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, పరిశుభ్రమైన నగర మోడల్స్, నదుల పునరుజ్జీవన విధానాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఈఎక్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్పీ, నిప్పాన్ స్టీల్ ఇంజినీరింగ్, న్యూ కెమి కల్ ట్రేడింగ్, అమితా హెూల్డింగ్స్ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ పై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు సంతకాలు చేశారు. కిటాక్యూషు మాదిరిగా హైదరాబాద్‌ను శుభ్ర మైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందాలు జరిగాయి.



ఒకప్పుడు పారిశ్రామిక కాలుష్యంతో ఇబ్బందులు పడ్డ కిటాక్యూషు నగరం ఇప్పుడు ప్రపంచంలోని పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఎలా మారిందో మేయర్ టేకుచి వివరించారు. తమ అనుభవాలు, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణతో పంచుకునేం దుకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సుస్థిరత ఇకపై ఐచ్ఛికం కాదు అవసరం అని అభిప్రాయపడ్డారు.

మిగతా 5లో..

# ఈ ఏడాదిలోనే ఉప ఎన్నికలు..

### సిద్ధంగా ఉండండి : కెటిఆర్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కాంగ్రెస్‌కు ఇచ్చిన అవకాశం తినే కంచంలో మన్ను పోసుకున్నట్లయిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. అత్తా పూర్ డివిజన్ కాంగ్రెస్ నేత వనం శ్రీరామ్ రెడ్డి బిఆర్ఎస్‌లో చేరారు. శ్రీరామ్ రెడ్డికి.. కెటిఆర్ కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. రేవంత్ మాటలన్నీ బోగస్.. 6 గ్యారెంటీల్లో ఒక్కటి కూడా పూర్తి చేయలేదని అన్నారు. బస్సుల్లో ఆడవాళ్ళ కొట్టుకొనే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా క్షీణించిందని తెలిపారు. ఎఫ్‌టిఎల్‌లో ఉన్న కాంగ్రెస్ నేతలను హైడ్రా ముట్టుకోదని అన్నారు. గత ఎన్నికల్లో ఓటమితో బిఆర్ఎస్ కంటే ప్రజలకే ఎక్కువ నష్టం జరిగిందని.. కెసిఆర్ మరోసారి సిఎం కావడం చారిత్రక అవసరమని పేర్కొన్నారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణకు శత్రువులే అని.. ఈ ఏడాదిలో ఉప ఎన్నికలు వస్తాయని.. అందుకు అందరు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# హిందువులకు ఒకే ఆలయం, ఒకే బావి ఉండాలి

### రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్ ) అధినేత మోహన్ భగవత్



అలీఘఢ్: దేశంలోని హిందువులకు ఒకే ఆలయం , ఒకే బావి ఉండాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్ ) అధినేత మోహన్ భగవత్ పిలుపు నిచ్చారు. హిందువులంతా కలిసికట్టుగా ఉండాలి. మతపరమైన సామరస్యాన్ని పెంపొందింపచేయాలని ఆయన కోరారు. అంతా కలిసి ఒకే గుడికి వెళ్లాలి. ఒకే జలాశయానికి వెళ్లి మంచినీరు తీసుకోవాలని, అప్పుడే వారి మధ్య ఉండాల్సిన సోదర బంధం ఇనుమడిస్తుందని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీఘఢ్‌లో ఆయన ఐదు రోజుల పర్యటనకు ఆదివారం వచ్చారు. ఐక్యతకు ప్రతీక దేవుడు, జలం, మరణానంతర అంత్యక్రియలు ఇవన్నీ కూడా సామూహికంగా జరగాల్సి ఉంది. హిందూ సమాజానికి విలువలు, సంస్కారం కీలకం, సాంప్రదాయం, సాంస్కృతిక విలువుల , నైతిక సూత్రాల మూలాలు ఉన్న సామాజిక వ్యవస్థ నిర్మాణంలో అంతా పాలుపంచుకోవల్సి ఉంటుందని స్పష్టం చేశారు. స్వయం సేవకులను ఉద్దేశించి ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. సమైక్యత , సామరస్య మూల సిద్ధాంతాలను ఇంటిలోనూ బయట ఎప్పటికప్పుడు తమ సందేశం వెలువరిస్తూ ఉండాలి, ఆచరిస్తూ ఉండాలని కోరారు. సమాజానికి నిర్మాణాత్మక శక్తిగా స్వయం సేవక్‌ల బృందం ఉంటుందని తెలిపారు. పండుగలు వస్తే సామూహికత ఉట్టిపడాల్సి ఉంటుంది. జాతీయవాదం, సామాజిక సహజీవన లక్షణాలు అణువణువునా ద్యోతకం కావల్సి ఉందని చెప్పారు.

# త్వరలోనే ఆర్టీసీలో 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్

### మంత్రి పొన్నం ప్రభాకర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు శుభవార్త అందించింది. త్వరలోనే ఆర్టిసిలో 3,038 పోస్టులు భర్తీ చేస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 2 వేల డ్రైవర్, 743 శ్రామిక్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వచ్చింది. దీంతో పాటు 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్), 114 డిప్యూటీ సూపరింటెండెంట్(మెకానికల్) పోస్టుల భర్తీ చేయనున్నారు. అంతేకాక.. 25 డిపో మేనేజర్లు/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టులు, 18 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ పోస్టులు, 23 అసిస్టెంట్ ఇంజనీర్(సివిల్) పోస్టులు, 11 సెక్షన్ ఆఫీసర్(సివిల్) పోస్టులు, 6 అకౌంట్ ఆఫీసర్స్ పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్స్ జనరల్ పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.






# దోస్త్ ద్వారానే డిగ్రీ ప్రవేశాలు

- వారంలోగా నోటిఫికేషన్
- ఆన్‌లైన్ ప్రవేశాలలో లోపాలు సవరించి ప్రవేశాలు చేపట్టనున్న ఉన్నత విద్యామండలి

DOST Online Degree Admissions

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్రంలో వచ్చే విద్యాసంవత్సరం డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు ఆన్‌లైన్ విధానంలో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ -తెలంగాణ(దోస్త్) ద్వారా చేపట్టాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. మంగళవారం(ఏప్రిల్ 22) ఇంటర్మీడియేట్ ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో వారం రోజుల్లోగా డిగ్రీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఉన్నత విద్యామండలి ఏర్పాట్లు చేస్తోంది. ఏటా ఇంటర్మీడియేట్ ఫలితాలు వెలువడిన మరుసటి రోజు ఉన్నత విద్యామండలి దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేస్తుండగా, ఈసారి ఫలితాలు వెలువడిన రెండు మూడు రోజుల్లో దోస్త్ నోటిఫికేషన్ విడుదల కానున్నది. బకెట్ విధానం తొలగింపు దోస్త్‌లో భాగంగా డిగ్రీలో నాలుగు విభాగాల నుంచి మూడు సబ్జెక్టులను ఎంచుకునే బకెట్ విధానం తొలగించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించారు. గత కొన్నేళ్లుగా ఆన్‌లైన్ విధానంలో దోస్త్ ద్వారా డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు చేపడుతున్నారు. అయితే ఈ విధానంలో ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆన్‌లైన్ ప్రవేశాలపై అవగాహన లేకపోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఉన్నత విద్యామండలి దృష్టికి రాగా, లోపాలు సవరించి ఆన్‌లైన్ విధానంలోనే డిగ్రీ ప్రవేశాలు చేపట్టాలని ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలో 2015- 16 విద్యా సంవత్సరం వరకు విద్యార్థులు డిగ్రీ సీట్ల కోసం డిగ్రీ కళాశాలల్లో వేర్వేరుగా దరఖాస్తులు చేసుకునేవారు. ప్రతి కళాశాలకు దరఖాస్తు ఫీజు చెల్లించాల్సి వచ్చేది. సీటు ఎక్కడ వచ్చిందో తెలుసుకునేందుకు ప్రతీ కాలేజీకి వెళ్లాల్సి వచ్చేది. సీటు రాకపోతే మరో కౌన్సెలింగ్ పెట్టే వరకూ అన్ని కాలేజీలూ తిరగాల్సి రావడంతోపాటు విభిన్న కోర్సుల కోసం వివిధ దరఖాస్తులు చేయాల్సి వచ్చేది. ఈ విధానం వల్ల విద్యార్థులు వ్యయ ప్రయాసలకు గురయ్యేవాళ్లు. దీనిపై విస్తృతంగా చర్చించి 2016- 17 నుంచి దోస్త్ పేరిట ఆన్‌లైన్ విధానంలో డిగ్రీ ప్రవేశాలు చేపట్టే విధానం అందుబాటులోకి తీసుకువచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 1,055 ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలను ఒకేచోటకు చేర్చి మెరిట్, రిజర్వేషన్ ద్వారా సీట్లను కేటాయించే విధానాన్ని ప్రవేశపెట్టారు. విద్యార్థులు రూ.200 ఫీజు చెల్లించి రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు. జూన్ 16 నుంచి డిగ్రీ తరగతులు : రాష్ట్రంలో డిగ్రీ తరగతులు జూన్ 16 నుంచి ప్రారంభం కానున్నాయి.



# పేరుకే ముగ్గురు మంత్రులు అభివృద్ధి శూన్యం

### ఖమ్మంలో మంత్రుల మధ్య ఆధిపత్య పోరు: కవిత

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఖమ్మం జిల్లా నుంచి ఉప ముఖ్యమంత్రితో పాటు ఇద్దరు మంత్రులున్నా వారి మధ్య ఆధిపత్య పోరు తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని, అకాల వర్షాలతో జరిగిన పంట నష్టంపై కనీసం సమీక్షించలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. ఖమ్మంలో ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో రాష్ట్రం అతలాకుతలం అవుతుంటే సీఎం కనీసం రెవెన్యూ అధికారులతో మాట్లాడలేదన్నారు. పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ.20 వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సోనియా, రాహుల్‌పై ఈడీ కేసులు నమోదు చేస్తే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలు చేపట్టిందని, కానీ.. సీఎం రేవంత్‌రెడ్డికి మాత్రం కనీసం ట్విట్టర్‌లో పోస్టు పెట్టేందుకూ తీరిక లేకుండా పోయిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో భక్తరామదాసు ప్రాజెక్టు పూర్తిచేసి వేల ఎకరాలకు సాగునీరు అందించామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క కొత్త ప్రాజెక్టు చేపట్టలేదన్నారు. వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఖమ్మం నుంచి ప్రజలు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
21-04-2025



## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామ జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు 41 సంవత్సరముల 5 నెలల విద్యారంగంలో పనిచేసి జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత కోయ యాదిరెడ్డి పదవీ విరమణ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ చిన్న కొండూరు గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ తో తన సంబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనై తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు, తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎందరో విద్యార్థిని విద్యార్థులకు చదువు చెప్పి సక్రమమైన మార్గంలో నడిపించి ఒక మంచి స్థానంలో నిలబెట్టిన వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సహచర ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## భూ భారతి ద్వారా పెండింగ్ లో ఉన్న
# సాదా బైనమా దరఖాస్తుల క్రమబద్ధీకరణ

- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కు భూమి పటం
- అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రైతులకు వారి భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూ భారతి (నూతన ఆర్.ఓ.ఆర్) - 2025 చట్టాన్ని తెచ్చిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. ముఖ్యంగా ధరణి ద్వారా పరిష్కారానికి అవకాశం లేకుండాపోయిన అనేక సమస్యలకు భూభారతి కొత్త చట్టం పరిష్కారం కల్పిస్తుందని అన్నారు. ఈ మేరకు రైతులకు వెసులుబాటు కల్పిస్తూ, కీలక అంశాలను కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పొందుపర్చారని సూచించారు. భూ భారతి చట్టంపై ఆదివారం ఆలూర్, డొంకేశ్వర్ మండల కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఒక్కో అంశం వారీగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు త్వరలో జారీ కానున్నాయని అన్నారు. 2014 జూన్ 2వ తేదీ కంటే ముందు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూమిని సాధాబైనామా ద్వారా కొనుగోలు చేసి, గడిచిన పుష్కర కాలంగా అనుభవంలో ఉంటూ, 2020 అక్టోబర్ 12 నుంచి నవంబర్ 10వ తేదీ మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులను ఆర్డీఓ లు విచారణ చేసి, అర్హత కలిగిన వారి సాధాబైనామాలను క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేనివి క్రమబద్ధీకరణ చేసే నాటికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని అన్నారు. హక్కుల రికార్డులు, భూమి వివరాలను నమోదు చేసి పాస్ బుక్ జారీ చేస్తారని వివరించారు. ధరణిలో సాధాబైనామా క్రమబద్ధీకరణకు అవకాశం ఉండేది కాదన్నారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్ స్థాయిలో అప్పీల్ చేసుకోవచ్చని, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే ల్యాండ్ ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇదివరకు అప్పీల్ వ్యవస్థ ఉండేది కాదని, భూ వివాదాలపై సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గమనించిన ప్రభుత్వం, అధికారుల స్థాయిలోనే సమస్యలకు పరిష్కారం లభించాలనే ఉద్దేశ్యంతో రెవెన్యూ కోర్టులను భూభారతి చట్టం ద్వారా పునరుద్ధరించిందని తెలిపారు. చిన్న, సన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. భూమి మ్యూటేషన్ కోసం అర్జీలు అందించవచ్చని, భూభారతి పోర్టల్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. వారసత్వ ఒప్పంద పత్రం, వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు లోపు పరిష్కరించకపోతే దానంతటదే మ్యూటేషన్ జరిగిపోతుందని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. 300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. ఆధార్ కార్డు తరహాలోనే భూమికి సంబంధించిన వివరాలతో రైతులకు భూదార్ సంఖ్యను కేటాయిస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పడుతుందన్నారు. భూ భారతి చట్టంపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక అధికారులు, మార్కెట్ కమిటీలు, సొసైటీల చైర్మన్ లు, రైతులు పాల్గొన్నారు.

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన అనంతుల వెంకన్న - లక్ష్మి దంపతుల కుమారుడు పృథ్వి- రమ్య.వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ నాయకులు అలవాల జనార్ధన్, పర్చగాని తిరుపతిరావు, మడిపల్లి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తేపల్లిలోని జాబ్ మేళా డోర్ టు డోర్ ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన నిరుద్యోగులు యువతి యువకుల కోసం జాబ్ ఉద్యోగమేళాను 21న మధిరలో నిర్వహించబడును ఈ అవకాశాన్ని సద్వినియోగం వినియోగించాలని మత్తేపల్లి గ్రామంలోని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమ ంలో మత్తేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరావు, మాజీ సర్పంచ్ తిరుపతి అంజయ్య, వలమల నాగేశ్వరరావు,తిరుపతి రామకోటేశ్వరరావు, బండి నారాయణ, సంకెళ్ల రామారావు, మిరియాల ఏసుబాబు, కాశిబోయిన ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కంఠ మహేశ్వర స్వామి కళ్యాణం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలోకంఠ మహేశ్వర స్వామిమొదటి వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారికి ఘనంగా కళ్యాణం నిర్వహించిన గౌడ కులస్తులు . ఈ సందర్భంగా బస్వాపురం గ్రామ ప్రజలు మరియు రామకృష్ణాపురం ప్రజలు బోనాలు ఎత్తుకొని, నృత్యాలతోఊరేగింపుగా స్వామి వారి దేవాలయంకి చేరుకొని కనులు పండుగా స్వామివారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి,నేరడ మాజీ ఉప సర్పంచ్ దూసరిగోపి, శెట్టి మోహన్ రావు, కుక్కల వెంకటేశ్వర్లు, గోదా భద్రయ్య, గ్రామ పెద్దలు,ప్రజలు భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేగా జాబ్ మేళాను సద్వినియోపరుచుకోండి


టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో ఈ నెల 21 వ తారీకు సోమవారం ఉదయం 9 గంటల నుండి మధిర పట్టణంలో గల రెడ్డి గార్డెన్స్ లో జరుగు 80 ప్రవేట్ సంస్థల సహకారంతో, ఐదువేల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా, జరుగుతున్న మేగా జాబ్ మేళా కు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువకులు అందరూ హాజరై తమ ప్రతిభ ఆధారంగా భట్టి విక్రమార్క సహకారంతో ఉద్యోగాలు పొంది తమ జీవితాలను మెరుగు పరుచుకోవాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి వెంకటేశ్వరరావు, కూరపాటి కిషోర్, కిలారి మనోహర్, మడుపల్లి భాస్కర్ , కన్నెబోయిన గోపి, కొప్పుల గోవిందరావు ,బందెల నాగర్జున,కంచం కోటేశ్వరరావు, నారపోగు కొండలరావు,పగడాల రాధాకృష్ణమూర్తి, వేల్పుల అనిల్ కుమార్, కొంపల్లి శేషయ్య తదితరులు కోరినారు.

## చలో శంషాబాద్‌కు భవన నిర్మాణ కార్మికులు తరలిరండి

### దుబాస్ రాములు పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలు 21,22 తేదీలలో శంషాబాద్ పట్టణంలో రెండు రోజులపాటు మహాసభలు జరుగుతాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆదివారం నాడు బాన్సువాడ సిపిఐ కార్యాలయం ముందు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. దీనిని ఉద్దేశించి బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు మాట్లాడుతూ జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు రేపు శంషాబాద్ లో జరిగే ప్రదర్శన సభలో పాల్గొనిజయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో కృష్ణ, రాజు, శ్రీకాంత్, పరమేష్, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజల కోసం నా రక్తాన్ని అమ్ముతా.. డబ్బులు సంపాదించడం కాదు మంచి పేరు సంపాదించండి

- నాయకునికి అహంకారం పనిచేయదు...
- మాజీ ఎమ్మెల్యే షకీల్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణం ఆచన్ పల్లి లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన రజతోత్సవ సన్నాహక సభలో ముఖ్య అతిధిగా బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ పాల్గొని మాట్లాడారు.వరంగల్ లో ఈ నెల 27న నిర్వహించే బిఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని అన్నారు. కేసులకు,పలువురు పెట్టిన ఇబ్బందులకు తాను దూరంగా ఉండలేదని అనారోగ్యం కారణంగా నియోజకవర్గంలో ఉండలేక పోయామని అన్నారు.కస్టం మిల్లింగ్ లో అక్రమాలకు పాల్పడ్డారంటూ కక్షపూరితంగా కేసులు నమోదు చేయించారని మండిపడ్డారు.ప్రజా ప్రతినిధులుగా ఎంపికైన వ్యక్తులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలే తప్ప కక్షపూరిత రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు.రెండు కోట్ల రూపాయలతో నవిపేట్ మండలంలోని నాలేశ్వర్ శివాలయంకు రోడ్డు వేయించామన్నారు. సంవత్సర కాలంలో ఎన్ని అభివృద్ధి పనులు చేశారని ప్రశ్నించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నా రని సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, ఎడపల్లి మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ , బోధన్, సాలూర,ఎడపల్లి, రెంజల్,నవీపేట్,మండలాల పార్టీ అధ్యక్షులు సంజీవ్, గోగినేని నరేంద్ర బాబు,దేరెడీ శ్రీరామ్,భూమారెడ్డి,నర్సింగ్ రావు,నాయకులు అబ్దుల్ వాసే,నాగేందర్ రెడ్డి,భారీ, గుమ్ముల అశోక్ రెడ్డి,రుద్ర సత్యనారాయణ,బెంజర్ గంగారాం,పెరక రామకృష్ణ,మాజీ ఎంపీటీసీలు మనిషా, వనజ,పద్మ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం పై తప్పుడు ప్రచారం

### పేద ముస్లింలకు న్యాయం చేయడానికే వక్ఫ్ సవరణ చట్టం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ను ప్రక్షాళన చేయాలనే ఉద్దేశ్యంతో వక్ఫ్ ఆస్తులు పేద ముస్లింలకు దక్కాలని వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తీసుకువస్తే దానిపై కాంగ్రెస్, ఎంఐఎం ఇతర ప్రతిపక్ష పార్టీలు తమ స్వలాభం కోసం బిల్లు పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం పై కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఇన్ని రోజులు వక్ఫ్ ఆస్తుల పేరుతో కొన్ని సంపన్న ముస్లిం పెద్దలు అవినీతికి పాల్పడి, ఆస్తులను దోచుకున్నారని ఆరోపించారు. కానీ మోదీ ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులు ముస్లిం లోని పేదలకు, వెనుకబడిన ముస్లింలకు సైతం ఈ ఆస్తులు చెందాలనే ఉద్దేశ్యంతో ఈ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి, ఆమోదం పొందేందుకు కృషి చేశారని తెలిపారు. కానీ కొన్ని మతతత్వ పార్టీలు ముస్లిం మైనారిటీ ఓటు బ్యాంక్ కోసం వక్ఫ్ పై ముస్లిం ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టించి, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలు ఎవరు వక్ఫ్ పై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, వక్ఫ్ ఆస్తులు అందరికీ అందుబాటులో ఉండేలా మోదీ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పట్టి వెంకటకృష్ణ, కొయ్యల ఏమాజీ, గాజుల ముఖేష్ గౌడ్, తాజ్ ఖాన్, ఎనగందుల కృష్ణ మూర్తి, అమిరిశెట్టి రాజు, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, మాసు రజిని, అక్కల రమేష్, రాకేష్ రెన్వ, బూర్ల చిరంజీవి లు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పై అప్రమత్తంగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అగ్ని ప్రమాదాల పై అప్రమత్తంగా ఉండాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలో అగ్ని మాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్నారు. విమాపక నిరోధక చర్యలు, జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అగ్ని మాపక సిబ్బంది ప్రజలను చైతన్య వంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక కేంద్రం అధికారి సిబ్బంది పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్‌లో అగ్ని ప్రమాదం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణ శివారు లోని డంపింగ్ యార్డులో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. డంపింగ్ యార్డు లో అగ్ని ప్రమాదం జరగడంతో అధికారులు,మున్సిపల్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. పట్టణంలో ప్రతి రోజు సేకరించిన చెత్తను కంపోస్టుగా తయారు చేస్తారు.అగ్ని ప్రమాదం జరగడంతో సబ్ కలెక్టర్ వికాస్ మహతో,మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి అంచనా వేశారు.అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
21-04-2025



# పతంజలి యోగ ఆధ్వర్యంలో మట్టిస్నానం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎండాకాలం సందర్భంగా చర్మ సంబంధ సమస్యలు తలెత్తుతాయని అలాగే సోరియసిస్ వంటి దీర్ఘకాలిక, చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు మట్టి స్నానం ఆచరిస్తే చర్మం పై సూక్ష్మ రంధ్రాలు పరిశుభ్రమై చర్మ వ్యాధులు నయమవుతాయని యోగ గురువు ఎక్కొండ ప్రభాకర్ పేర్కొన్నారు. ఎడపల్లి మండలంలోని అలీసాగర్ రిజర్వాయర్ బోటింగ్ పాయింట్ వద్ద పతంజలి యోగ గురువు ప్రభాకర్, కిషన్ ఆధ్వర్యంలో ఆదివారం (మడ్ బాత్)మట్టి స్నానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో చర్మ సమస్యలు తలెత్తుతాయని అలాగే దీర్ఘకాలిక చర్మ సంబంధించిన వ్యాధులు బాధపెడుతున్నా మట్టి స్నానం ద్వారా చర్మ రోగాలు నివారించుకోవచ్చని వారు తెలిపారు. మట్టి స్నానం లో ఉపయోగించే పుట్ట మట్టిలో వివిధ రకాల వనమూలికలను, గోమూత్రాన్ని కలిపి మృతిక స్నానాకి ఉపయోగిస్తారన్నారు. దీనిద్వారా చర్మ సౌందర్యం పెరిగి కాంతివంతంగా తయారౌతుందన్నారు. చర్మ వ్యాధుల నుండి



కాపాడుకోవాలనుకొనే వారు వనమూలికలతో కూడిన మట్టిని శరీరానికి అంతటా రాసుకొని రెండు గంటల పాటు ఎండలో నిలబడి ఈ మట్టిస్నానం ఆచరించాలని వారు పేర్కొన్నారు. దీంతో శరీరం మంచి కాంతివంతంగా తయారవడమే కాకుండా చర్మ వ్యాధులు దూరమౌతాయన్నారు. ఈ కార్యక్రమం గత20 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో సుమారు 200మంది యోగ సాధకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు జిలకర కిషన్, యోగ శిక్షకులు ఆంజనేయులు,సూరకిరణ్, రాజారెడ్డి, భూమాగౌడ్, ఆకుల సురేష్, సంతోష్, భాస్కర్ రెడ్డి, విట్టల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులకు ఉచితంగా భగవద్గీత పారాయణం శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ అయ్యప్పస్వామి ఆలయంలో చిన్నపిల్లలకు భగవద్గీత నేర్పించే దాంట్లో భాగంగా కంకణాల పవిత్ర అరవింద్ స్వామి అమ్మ స్వామి ఎంతో ఓపికగా ప్రతి ఆదివారం 20 మంది పిల్లలకు 11 గంటల నుండి 12 గంటల వరకు భగవద్గీత శ్లోకాలను నేర్పిస్తూ వారికి భావాలను తెలుపుతూ మన గ్రంథమైన భగవద్గీత పవిత్ర గంధమైన భగవద్గీత శ్లోకాలు నేర్పియడం జరుగుతున్నది. కంకణాల పవిత్ర అమ్మ స్వామి ఎంతో ఓపికగా నిస్వార్థంగా భగవంతుడు చెప్పిన విషయాలను చిన్నపిల్లలకు చిన్నప్పుడే బోధిస్తే మంచి జ్ఞానవంతులైతరని వారు సంకల్పం చేసుకొని ప్రతి ఆదివారం నాడు గంట సమయం పిల్లలకు కేటాయిస్తూ వారికి మంచి భగవద్గీత బోధన చేస్తున్నందుకు మేమందరం అయ్యప్ప సేవాసమితి తరపున వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో చిన్నారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని, కే పి హెచ్ బి 114 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జేఎన్‌టియు సర్కిల్ ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ నందమూరి సుహాసిని విచ్చేసి మొదట అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి అనంతరం రమ్యా గ్రౌండ్ వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, శివసత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ల ఉమ, జాస్తి రమాదేవి, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, శివ చౌదరి, మణికంత వర్మ, రామకృష్ణ, మదన్మోహన్, కంచర్ల శ్రీను, అమ్మా ప్రసాద్, గద్దే సురేష్, రేఖ, ఉప్పు రాము, బత్తుల వేణు, పవన్ మార్ని, రామకృష్ణ పొట్లూరి, కొర్రపాటి కిషోర్, మణిదీప్, నవీన్, వెంకట్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కిరణ్ ఆధ్వర్యంలో మియాపూర్ ప్రధాన రహదారిలో చలివేంద్రం కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు భవిష్యత్తులో ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

## గులాబీ సైనికులారా తరలిరండి..

### 25 ఏళ్ల పండుగను విజయవంతం చేద్దాం : రోజాదేవి రంగారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ డివిజన్ పార్టీ కార్యాలయం మాధవరం నగర్ కాలనీ నందు 27న వరంగల్లో జరిగే రజతోత్సవ సభ సన్నాహక సమావేశం కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోజా దేవి మాట్లాడుతూ 25 ఏళ్ల బి.ఆర్.ఎస్ పార్టీ గొప్పతనాన్ని 10 ఏళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ చేసినటువంటి అభివృద్ధి పనులు ప్రజలందరికీ తెలియజేయాలని, ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీని అభిమానించే ప్రతి ఒకరు ముందుకు రావాలని సభకు భారీగా తరలి రావాలని కోరారు కార్యక్రమంలో భాగంగా చలో వరంగల్ పోస్టర్ నీ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోట్టిముక్కల పెద్ద భాస్కర రావు, మాచర్ల భద్రయ్య, గిరిబాబు, ఆంజనేయులు, బాబు, సతీష్, బొబ్బిలి రమణారెడ్డి, మధు,ప్రవీణ్, రవీందర్, జై, రాజు, యాకూబ్, వెంకన్న, యశ్వంత్,ప్రభాకర్, జగదీష్, అంజి, బాబురావు, సాయి, రవి, రమేష్, నరేష్, వాసు, కృష్ణ, సత్యనారాయణ, కొండల్ రావు, సోమయ్య, బాబు, ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, కుమార్,రామచందర్, రాధిక, రాధా, మాధవి రెడ్డి, అవనీత, శైలజ, తదితరులు పాల్గొన్నారు..

## వ్యవసాయ భూమి కోసం మరదలి హత్య...

- రిజిస్ట్రేషన్ చేయమనడంతో హత్యకు ప్లాన్...
- మరొక వ్యక్తితో కలిసి ప్లాన్... విచారణలో తేలిన నిజానిజాలు..
- నిందితులు ఇద్దరిని రిమాండ్ కు తరలింపు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




తల్లిదండ్రులు తమ కూతురికి ఇచ్చిన 20 గుంటల భూమి తో పాటు రూ. 26వేలపెన్షన్ డబ్బుల కోసం భర్త చెల్లెలైన మరదలిని మరోవ్యక్తితో కలిసి సొంత వదిన హత్య చేసిన ఘటన ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామంలో వెలుగు చూసింది.. ఈ ఘటనకు సంబందించిన వివరాలిలా వున్నాయి. ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామానికి చెందిన పురుమేటి లక్ష్మి మానసిక వికలాంగురాలు ఈమె తల్లితండ్రులు బతికున్నప్పుడు తన తోడబుట్టిన ఇద్దరు అన్నలతో పాటు లక్ష్మికి కూడా గ్రామశివారులో 20గుంటల భూమిని కేటాయించారు. ఈ భూమిని తన రెండవ అన్న నాగులు కౌలుకు చేస్తూ కౌలు డబ్బులు సరిగా ఇవ్వడం లేదు. అంతే కాకుండా ఈ 20 గుంటల భూమి ఇంతవరకు లక్ష్మి పేరుమీద పట్టా కాలేదు. దీంతో లక్ష్మి తనకు కేటాయించిన 20 గుంటల భూమిని తన పేర రిజిస్ట్రేషన్ చేయాలని అన్న నాగులు,వదిన అనసూయలను డిమాండ్ చేయసాగింది. దీని కోసం లక్ష్మీ తనకు నెలనెల వస్తున్న పెన్షన్ డబ్బులలో నుండి 26000 రూపాయలు పోగు చేసుకొని భూమి రిజిస్ట్రేషన్ కోసం సిద్దం చేసుకుంది. భూమిని లక్ష్మి పేరుమీద పట్టా చేయడం ఇష్టం లేని పెద్ద వదిన పెరిమేటి అనసూయ లక్ష్మివద్ద ఉన్న డబ్బులు కాజేసి ఆమెను చంపాలని పథకం వేసింది. ఇందులో భాగంగా ఈ నెల 3న అదే గ్రామానికి చెందిన చెన్నంగుల రాకేష్ అనే వ్యక్తి సహాయంతో పురుమేటి లక్ష్మిని పథకం ప్రకారం గ్రామ శివారులోని డంపింగ్ యార్డు సమీపంలోకి తీసుకొని వెళ్ళారు. అక్కడ లక్ష్మితో గొడవపడి ముందే దాచిపెట్టుకొన్న గొడ్డలి కామ (కర్ర)తో లక్ష్మిని తలపై కొట్టి హత్య చేసి కాల్వలో పడేసారు. ఆ రోజు తన చెల్లి మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ, మృతురాలి అన్న నాగులు ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు ముందుగా అనుమాన స్పద మృతిగా కేసు నమోదు చేసి లోతుగా విచారణ జరిపారు. పోస్టుమార్టం రిపోర్టులో తలపై బాది హత్య చేసినట్టు తేలడంతో ముందుగా లక్ష్మి అన్న, వదినలను విచారించారు. ఈ విచారణలో లక్ష్మి పెద్ద వదిన అనసూయ నేరం అంగీకరించినట్టు ఎడపల్లి ఎస్సై వంశీక్రిష్ణ రెడ్డి తెలిపారు. ఈ కేసులో ఏ1 గా అనసూయ, ఏ2 గా చెన్నంగుల రాకేష్ ను చేర్చి వారిని ఆరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై తెలిపారు.

## ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సందర్శించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

### విన్ విజన్ హాస్పిటల్ వారికీ, సిబ్బందికి కృతజ్ఞతలు.. వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



విన్ విజన్ కంటి హాస్పిటల్ వారు 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ లో ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్షల కేంద్రాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి స్వయంగా కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిర్లక్ష్యం చేయకుండా ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహా తీసుకోవాలని అన్నారు. ఉచిత కంటి పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటుచేసిన విన్ విజన్ హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఇక్కడ కంటి పరీక్షలు చేయించుకున్న వారు నెల రోజుల లోపు ఎప్పుడు హాస్పిటల్ కు వెళ్లిన అక్కడ కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని హాస్పిటల్ సిబ్బంది తెలియచేసారు. కార్యక్రమంలో జి.ప్రభాకర్, శివరాజ్ గౌడ్, రాజేష్ చంద్ర, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, శ్రీధర్, సంతోష్ బిరాదర్, ఉమేష్, హరిప్రసాద్, ప్రవీణ్, భగవాన్, రాము, కృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## నాగదేవత ఆలయ 9వ వార్షికోత్సవం

### ప్రత్యేక పూజలో పాల్గొన్న రోజాదేవి రంగారావు...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్లోని చైతన్య నగర్ లో నాగదేవత దేవాలయం 9వ వార్షికోత్సవం సందర్భంగా సీనియర్ నాయకులు గొట్టుముక్కుల పెద్ద భాస్కర్ రావు, స్థానిక భక్తులతో కలిసి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగ రావు. ఈ కార్యక్రమంలో నాగదేవత దేవాలయం కమిటీ మెంబర్లు నరసయ్య, బాలరాజు, నరసింహస్వామి, మాచ సత్యనారాయణ, యాదగిరి, కృష్ణంరాజు, హెచ్ సత్యనారాయణ, అనిల్ కుమార్, మల్లేష్, బాలకృష్ణ, శ్రావణ్ కుమార్, నవీన్ చారి, రమేష్, జి అనిల్, శ్యామ్, శ్రీను, సాయి, కౌశిక్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు..

### శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ కు చెందిన సీనియర్ నాయకులు శివరాజ్ గౌడ్ అమృత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , శివరాజ్ గౌడ్ అమృత దంపతులను శాలువతో సన్మానించి కేక్ తినిపించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో జి.ప్రభాకర్, రాజేష్ చంద్ర, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, శ్రీధర్, సంతోష్ బిరాదర్, ఉమేష్, హరిప్రసాద్, ప్రవీణ్, భగవాన్, రాము, కృష్ణ, రమణ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కాచాపూర్‌లో చలివేంద్రం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామంలో వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున కాచాపూర్ బస్టాండ్ సమీపంలో స్కూల్ గ్రౌండ్ ఆవరణలో గల వడ్ల కాంట పెట్టే ప్రదేశం లో మోతేసంతోష్ రెడ్డి ఎమ్మెస్సార్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు పెట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జంగం బాల్ ప్రకాష్, దేవాదాయ కమిటీ చైర్మన్ ఆకుతోట స్వామి, ఆకుతోట శ్రీశైలం, మరియు ఎమ్మెస్సార్ ప్రతినిధులు గోనుగోపుల సుదర్శన్, ల్యాబ్ శ్రీధర్, ముదాంశ్రీధర్ పటేల్, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు. తాగునీటి కోసం ఎవరు ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు శేషామన్నారు. ప్రజలు ఎక్కువ తిరిగే ప్రదేశంలో చలివేంద్రం పెట్టడం ఆనందనియం అని గ్రామ ప్రజలు తెలిపారు.

TIMES OF VARTHA (21-04-2025)_times of varha main (13-2).qxd 4/21/2025 6:18 AM Page 4

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
21-04-2025



# ఉపాధి పేరుతో నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూళ్లు

- పెండింగ్ వేతనాలను అడిగితే విధుల నుంచి తొలగింపు
- పట్టించుకోని సింగరేణి స్పందించని అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణిలో అసోసియేషన్, సొసైటీల పేరుతో టెండర్లు పొందుతూ, ఉపాధి కల్పిస్తామంటూ నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేస్తూ, వారిని పనికి తీసుకొని 4,5, నెలలు పనులు చేయించుకొని, చివరికి వేతనం ఇచ్చే విషయంలో ఇబ్బందులకు గురిచేస్తూ, పనుల నుండి తొలగిస్తూ నిరుద్యోగులను ఇబ్బందులు పాలు చేస్తున్నారని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి ఏరియాలోని శాంతిఖని గనిలో హౌస్ కీపింగ్ టెండర్ లో కాంట్రాక్టు కార్మికునిగా పనిచేస్తున్న, భూ నిర్వాసితుడైన మడిపెల్లి సత్యనారాయణ గత మూడు నెలల పెండింగ్ వేతనం ఇవ్వాలని అడిగినందుకు, కాంట్రాక్టర్ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, అకారణంగా అతనిని విధుల నుండి తొలగించడం జరిగిందని, దీనిపై గత 20 రోజులుగా నాకు రావలసిన మూడు నెలల పెండింగ్ వేతనం ఇప్పించి, తనను విధుల్లోకి తీసుకునేలాగా చూడాలని అధికారులందరి చుట్టూ తిరుగుతున్న, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సొసైటీ, అసోసియేషన్ల రిజిస్ట్రేషన్‌లో ఉన్న వ్యక్తులను కాకుండా, ఇతర బయట వ్యక్తులను విధుల్లోకి తీసుకొని, పనులు చేయిస్తుంటే అధికారులు మాత్రం ఇదేది పట్టించుకోకుండా, ఆ బిల్లులను ఎలా చెల్లిస్తున్నారని ప్రశ్నించారు. కార్మికులు చిన్నచిన్న తప్పులు చేస్తేనే చాలా తీవ్రంగా స్పందించి, శిక్షించే యాజమాన్యం, అధికారులు ఇంత నిర్లక్ష్యంగా పనిచేస్తున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ టెండర్ల పేరుతో కాంట్రాక్టర్ల బారిన పడి అనేక మంది నిరుద్యోగులు అప్పుల పాలవుతూ, మరోవైపు పనులు కోల్పోయి, రోడ్డున పడే దుస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. వెంటనే ఏరియా జియం, ఉన్నత అధికారులు స్పందించి, జరుగుతున్న తతంగంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, సింగరేణి సంస్థను, కాంట్రాక్టు కార్మికులను మోసం చేస్తున్న కాంట్రాక్టర్ల పైన కఠిన చర్యలు తీసుకొని, వారి టెండర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హౌస్ కీపింగ్ కాంట్రాక్టు కార్మికుడికి రావలసిన 3 నెలల పెండింగ్ వేతనాలను ఇప్పించి, తనను వీధిలోకి తీసుకునేలాగా ఆ భూనిర్వాసితునికి తగిన న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన, పోరాటాలకు సైతం నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## బిక్కనూర్ మండలంలో ఈస్టర్ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలో చర్చిలో ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక చర్చిలో క్రైస్తవులు పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. చర్చి ప్రతినిధులు శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. అన్ని వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

## అగ్నిమాపక శాఖ సీనియర్ అధికారులకు సన్మానం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



గతంలో అగ్నిమాపక శాఖలో ఎనలేని సేవలు అందించిన వారికి ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా శాలువాతో మర్యాదపూర్వకంగా నాయి బ్రాహ్మణ పెద్దలు కొండా విట్టల్ కి సత్కరించడం జరిగింది. ఆయనతోపాటు పలువురికి గతంలో సేవలందించిన వారందరికీ మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు, సీనియర్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## గండివేట్ సొసైటీ కేంద్రంలో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దళారులకు ఇచ్చి మోసపోవద్దని రైతులకు సూచన**

టైమ్స్ ఆఫ్ వార్త గాంధారి



గాంధారి మండలంలోని గండిపేట్ గ్రామంలో ఆదివారం సొసైటీ కేంద్రంలో జొన్నల కనుగోలు కేంద్రం ఏఎంసి చైర్మన్ పరమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం చాలా హర్షణీయ విషయం. ఈ కేంద్రాల ద్వారా రైతులు తమ ఉత్పత్తిని నేరుగా ప్రభుత్వానికి విక్రయించే అవకాశం కలుగుతుంది. మద్దతు ధరతో పాటు తగిన గౌరవం లభించడంతో రైతులకు ఆర్థిక భద్రత కలుగుతుంది. కొనుగోలు కేంద్రాల ప్రారంభం వల్ల మధ్యవర్తుల దౌర్జన్యం తగ్గుతుంది. రైతులు ఏ విధమైన దోపిడీకి గురికాకుండా నష్టాల నుంచి బయటపడతారు. ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న చొరవ స్పష్టంగా కనిపిస్తోంది ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సాయిరాం, వైస్ చైర్మన్ బన్సీలాల్, డైరెక్టర్ల బృందం గండివేట్ గ్రామ అధ్యక్షుడు సాయిబాబా పాల్గొన్నారు.

## చెరువులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళను కాపాడిన పోలీసులు

**సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఐపీఎస్**

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



పిట్లం మండల కేంద్రంలోని ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకున్న సంఘటనలో, బ్లూ కోర్ట్ డ్యూటీ పోలీసులు తమ ధైర్యంతో ఒక ప్రాణాన్ని కాపాడుతూ ఆదర్శంగా నిలిచారు. పిట్లం గ్రామానికి చెందిన గుణిజి సునీత, కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనోవేదనకు లోనై, గ్రామ శివాలయం సమీపంలోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేశా రు. ఈ దృశ్యాన్ని గమనించిన స్థానికులు వెంటనే 100 నెంబర్‌కు సమాచారం అందించారు. సూచన అందిన వెంటనే స్పందించిన బ్లూ కోర్ట్ సిబ్బంది, జి. రవిచంద్ర కానిస్టేబుల్, హెూంగార్డు మారుతి తక్షణమే ఘటన స్థలానికి చేరుకొని, తమ ప్రాణాలను లెక్కచేయకుండా చెరువులోకి దూకి బాధితురాలిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అనంతరం ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్యం అందేలా చేశారు. ఈ సాహసోపేతమైన చర్యను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ips ప్రశంసించి, స్పందించిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్న పోలీసు సిబ్బంది, తమ సేవా ధ్యేయాన్ని ఈ సంఘటనలో మరోసారి నిరూపించారని ఎస్పీ తెలిపారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం లో ఆదివారం నాడు పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## దొంగ దొరికాడు



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రంలోని నరసింహ బంగారు దుకాణంలో చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు ఎస్పీ రాజేష్ చంద్ర వివరాల ప్రకారం ఈ నెల 7 తేదీన బంగారు దుకాణంలో చోరీ కి పాల్పడిన నిందితుడి దగ్గర నుండి 9.732 కేజీలు వెండి మరియు 22 గ్రాములా బంగారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు బాన్సువాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సీసీటీవీ ఫుటేజ్ లు మరియు ఇతర సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుని కోసం వెతుకుతుండగా రోజు ఒక అనుమానితుని పోలీసుల ఉప్పల్ వార్ శీను నీ అదుపులోకి తీసుకొని విచారించగా అతడు దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించాడు నిందితుడు గతంలో మద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో జైలుకు వెళ్ళినాడు ఈ కేసుని అతి తక్కువ సమయంలో చేదించిన బాన్సుడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ పిట్లం ఎస్ఐ రాజు కానిస్టేబుల్ శ్యామ్, వసి, మహేష్, బాలాజీ మరియు హెూంగార్డ్ నాగరాజు లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## క్రీసెంట్ పాఠశాలలో సీ టీఎస్ పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ లోని రాకాసి పేట్ లో గల క్రిసెంట్ హైస్కూల్లో ఆదివారం సీటీఎస్ పరీక్షలు నిర్వహించారు. 3వ తరగతి నుంచి 7వ తరగతి చదువుతున్న సుమారు 100 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ మీర్ నజీర్ అలీ మాట్లాడుతూ..పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు స్కాలర్ షిప్, నగదు బహుమతులను అందజేస్తామన్నారు. ఈ సంవత్సరం నుండే ప్రారంభించామని ప్రతి సంవత్సరం ఈ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడం కోసమే ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బాన్సువాడలో 12 తులాల బంగారం, 20 తులాల వెండి మాయం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీలో చోరీ జరిగింది చ నం గారి అంజయ్య సోదరి, తల్లి సాయమ్మ ,ఇతర కుటుంబ సభ్యులు రాత్రిపూట ఉడుక పోతా ఉ ఒడడంతో కింద ఇంటికి తాళం వేసి పైన ధాబాపై పడుకున్నారు. అర్ధరాత్రి సమయంలో తాళాలు పగలగొట్టి దొంగలు ఇంట్లో చొరబడి సుమారు 12 తులాల బంగారం, 20 తులాల వెండి, 21 వేల నగదు ఎత్తుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## 24న ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ లోని దేశాయిపేట వద్దగల ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉంది. ఈ శుభ తరుణంలో ఈనెల 24న అంగరంగ వైభవంగా జరగబోయే సిల్వర్ జూబ్లీ వేడుకలకు ప్రతి ఒక్కరు రావాలని సాధారణంగా ఆహ్వానిస్తున్నట్లు కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.

## భూభారతితో రైతుల సమస్యలన్నీ పరిష్కారం

- దేశానికే భూభారతి రోల్ మోడల్
- చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి
- మందమర్రిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రోజున భూభారతి చట్టంతో రైతుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం పట్టణంలోని బి-1 క్వార్టర్ లో రెండో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని 3వ వార్డు ఎస్వీ టెంపుల్ ఏరియా, 14 వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి క్యాంపు కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. మందమర్రి ప్రాంత అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు. మందమర్రిలో బి-1 మరో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సేవలను మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలు, మందమర్రి మండల రూరల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, స్థానికుల సమస్యలు త్వరతగతిన పరిష్కరించేందుకే కొత్త కార్యాలయం ప్రారంభించామన్నారు. త్వరలోనే ఫోరెన్సిక్ ఆడిట్ చేసి, ఆ భూములను బయటకు తీస్తామన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి చట్టం ధ్యేయమని, తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ సమస్యలు పరిష్కరిస్తారని, భూభారతి చట్టంతో భూముల వివరాలు డిజిటల్ అవడంతో పాటు భూ వివాదాలు, కేసులకు భూభారతి పోర్టల్ తో పరిష్కారం దొరుకుతుంది తెలిపారు. కొత్తగా వస్తున్న భూ భారతి పోర్టల్ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు 10 వేల రూపాయలు పెన్షన్ అందించేందుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నారని, దీంతో 84 వేల మంది రిటైర్డ్ కార్మికుల కు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశారం ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను కాంగ్రెస్పా నాయకులు బాధితులు పంపిణీ చేశారు మాక్లూరు కేంద్రం బొబ్బిలి సత్తెమ్మ కి రూ.12,000ల చెక్కు కృష్ణ నగర్ నాగేశ్వరరావుకు రూ.60,000ల చెక్కును కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాఫర్, అలీం, స్వామి, శ్రీను, రాజు, మండల కోఆర్డినేటర్ జైల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
21-04-2025


# చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన రామకృష్ణాపూర్ పోలీసులు

- దొంగతనం జరిగిన 24 గంటల్లోపే నిందితుడి అరెస్ట్
- బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు దొంగతనాల కేసులో దొంగతనం జరిగిన 24 గంటల లోపే నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసు పూర్వాపరాలు వివరించారు. ఆదివారం తెల్లవారుజామున రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల హనుమాన్ నగర్ లో కిటికీ పక్కన మొబైల్ ఫోన్ పెట్టి పడుకున్న బుర్ర రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తి మొబైల్ ఫోన్ ను, అదేవిధంగా ఆ ఇంటి ఎదురుగా ఉన్న మరొక ఇంట్లో కిటికీ పక్కన నిద్రిస్తున్న ఇరుముల్ల శరణ్య అనే మహిళ మెడలో ఉన్న మూడు తులల పుస్తెల తాడుని గుర్తు తెలియని దొంగ ముందటి డోర్ కి బయట నుండి గడియ పెట్టి, కిటికీ దగ్గర నుండి చేయి పెట్టి మహిళ మెడలో ఉన్న పుస్తెల తాడుని లాక్కుని అక్కడి నుండి ద్విచక్రవాహనంపై పారిపోయాడు. ఈ సంఘటన పై సమాచారం అందుకున్న పోలీసులు రెండు కేసులు నమోదు చేసి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్, డిఐజి, మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ ఐపీఎస్ ల ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో సిసిఎస్ పోలీసుల సహకారం తో బృందాలుగా ఏర్పడి, సీసీ కెమెరాలు పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుని ఆచూకీ కోసం వెతకగా,పోలీసులకు ఉన్న సమాచారం మేరకు ఈ చైన్ స్నాచింగ్ చేసిన దొంగ గోదావరిఖని , కాకతీయ కాలనీకి చెందిన గుంజ ఇమాన్యుల్ గా తేలింది. వెంటనే పోలీస్ బృందాలు ముఖ్యమైన ప్రదేశాలలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి చౌరస్తా వద్ద ఎఫ్జెడ్ఎస్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న నిందితుడిని గుర్తించి, బైక్ తో సహా అతన్ని పట్టుకొని, తనిఖీ చేయగా, అతని జేబులో సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడు, మొబైల్ ఫోన్ లభించాయి. గోదావరిఖని పట్టణం కాకతీయ కాలనీకి చెందిన నేరస్తుడు గుంజ ఇమాన్యుల్ జల్సాలకు అలవాటు పడి, దొంగగా మారాడని, ఇతనీపై గతంలో గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో సైతం దొంగతనం కేసు నమోదయ్యిందని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, వెంటనే ఈ సంఘటన పై పోలీసులు స్పందించి, సిసిఎస్ పోలీసుల సహకారంతో 24 గంటలు గడవకముందే దొంగను పెట్టుకున్నారన్నారు. ఈ రెండు కేసులను చేదించడంలో ప్రముఖ పాత్ర వహించిన మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, కాసీపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్, క్రైమ్ టీం సిబ్బంది జంగు, రాకేష్, మహేష్, వెంకటేశ్, సిసిఎస్ సిబ్బంది శ్రీనివాస్ , సతీష్ లను ఆయన అభినందించి, వారికి రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, కాసీపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ సుందర్ రావు, శ్రీనివాస్, సతీష్, కాసీపేట కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహించా బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ కోరారు. మహాసభ విజయవంతానికి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముమ్మర ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని అందుగులపేట గ్రామంలో చలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ విజయవంతం చేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభ వాల్ పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు చెన్నూరు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బడికెల సంపత్, మండల మాజీ వైస్ ఎంపీపీ లౌడం రాజ్ కుమార్, నాయకులు జె గౌతమ్, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మేకల పుష్పలత, నాయకులు చిప్పకుర్తి అఖిల్, శ్రీనివాస్, మహేష్, ప్రవీణ్, సాయి, పార్టీ యువజన, సోషల్ మీడియా, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పన్నాల మణిదీప్ జన్మదినం సందర్భంగా సాయి భోజన్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్, కాల్ టెక్స్, బజార్ తదితర పలు ప్రాంతాల్లో ఆదివారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పన్నాల మణిదీప్(బన్నీ) జన్మదినం సందర్భంగా అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరిలు తెలిపారు. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ అని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, సేవకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




రాష్ట్రంలో సంవత్సరం న్నర కాంగ్రెస్ పాలనలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆరోపించారు. జిల్లాలోని పార్టీ జిల్లా కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, నేడు వాటిని నెరవేర్చలేక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లపాటు పదేళ్ల పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వంపై దాడికి దిగుతుందని ఆరోపించారు. ప్రజలను పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రతిపక్ష పార్టీపై విమర్శలకే పరిమితమవుతున్నారని ఎద్దేవా చేశారు. రైతుల కోసం బీఆర్ఎస్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని రెండు లక్షల రుణ మాఫీ చేసి రైతులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అర్థంలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. చెన్నూర్ నియోజకవర్గంలో మైనింగ్, ఇసుక దందాలు శృతిమించాయని, వందలాది లారీల ఇసుక అక్రమంగా తరలిపోతుందని, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో మద్యం, గంజాయి, మత్తు పదార్థాల వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని విమర్శించారు. చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదని, అభివృద్ధి పనులు ఏవీ చేపట్టకుండా, మాటలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే, ప్రజలు సమయానుకూలంగా తగిన బుద్ధి చెబుతారన్నారు. జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలు మంత్రి పదవి కోసం కొట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను ఇప్పుడు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదనీ, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ఆశాభావం చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్ రావు, డాక్టర్ రాజా రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీఎన్జీవో ఆధ్వర్యంలో సుధాలక్ష్మి కి ఘన సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహ నందు విధులు నిర్వహిస్తున్న ఈ సుధాలక్ష్మి గ్రేడ్ 1 పదోన్నతి పొందిన సందర్భంగా ఆదివారం మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె ను శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను బహుకరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖలో పదోన్నతుల విషయంలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించే దిశగా కేంద్ర సంఘానికి నివేదిక ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షుడు మోసిన్ అహ్మద్, టిఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు గోపాల్, సంయుక్త కార్యదర్శి సునీత, సభ్యులు కే శ్రీనివాస్, సరిత, రమేష్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# కన్నయ్య కుటుంబాన్ని ఆదుకోకపోతే చలో కలెక్టరేట్

**ఏప్రిల్ 21,22న జిల్లా వ్యాప్తంగా నిరసనలు**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆదివాసి కన్నయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే చలో కలెక్టరేట్ కు పిలుపునిస్తామని పలు సంఘాల నాయకులు తెలిపారు. ఆదివాసి కన్నయ్య ఆత్మహత్యపై తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(టిఏజిఎస్) ఆధ్వర్యంలో ఎర్మ పున్నం అధ్యక్షతన ఆదివారం జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కన్నయ్య మరణానికి గల అంశాలపై చర్చించి, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తదితర పలు అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. 21, 22న జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, అప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సంకె రవి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గోమాస ప్రకాష్, ఐద్వా జిల్లా కార్యదర్శి సామల ఉమారాణి, శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు దాసరి రాజేశ్వరి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు లు పాల్గొన్నారు.

# ఆకెనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం వీడ్కోలు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి జేరిపోతుల తెలిపారు. పాఠశాలలో ఐదవ తరగతి చదివి ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని పూర్తిచేసుకుని, పాఠశాల వదిలి వెళ్తున్న విద్యార్థులకు ఇతర విద్యార్థులు అందరూ కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థుల భాగస్వామ్యంతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థుల ఆటపాటలు, ఉపాధ్యాయుల మంచి మాటలు ఈ మహోత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి జేరిపోతుల మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో గొప్ప స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎక్కడికి వెళ్లినా క్రమశిక్షణగా మెలుగుతూ మంచి పేరు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే జ్యోతి, సునీల్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోకల వనిత, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# పట్టణంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

యేసు క్రీస్తు ప్రభువు పునరుత్థానం చేసిన మహోన్నత రోజు ఈస్టర్ అని, క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని క్రైస్తవ మత పెద్దలు పిలుపునిచ్చారు. పట్టణంలోని అన్ని చర్చిలలో ఆదివారం ఈస్టర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో ఈస్టర్ వేడుకలు ఉమేన్స్ అధ్యక్షురాలు సంధ్య జేర్మియా,ఉమేన్స్ కార్యదర్శి రీటా మధుసూదన్ ఆధ్వర్యంలో సిలువ వెలుగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాస్టర్ రెవరెండ్ జేర్మియా ప్రత్యేక ఈస్టర్ ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించి, క్రీస్తు సందేశాన్ని భక్తులకు అందించారు. యేసు క్రీస్తు శుభ శుక్రవారం రోజున శిలువ శ్రమను, శిలువ మరణాన్ని అనుభవించి, మూడవ రోజైన ఆదివారం పునరుత్థానము అయ్యారని, ఆయన తన రక్తంతో పాపా లను కడిగి, క్షమాగుణాన్ని ప్రజలకు అందించారని తెలిపారు. క్రీస్తు ప్రభువు పట్ల విశ్వాసము కలిగిన వారికి ఆయన అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుం దన్నారు. ప్రభువు చూపిన మార్గములో శాంతి, సహనం, పరస్పర సహకార గుణాలతో అన్ని వర్గాలు జీవించాలని సూచించారు. ఈకార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లోఎకో టౌన్..

(మొదటి పేజీ తరువాయి)..



ఉపాధి కల్పన, అభివృద్ధి, సంపద సృష్టితో పాటు పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. హైదరాబాద్‌లో ఎకో టౌన్ అభివృద్ధి చేయటం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆహ్లాద కరమై పరిశుభ్రమైన వాతా వరణాన్ని అందించగలమనే విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా వృద్ధి చెందిందన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తితో పాటు తమ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన జపాన్ కంపెనీల పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నా యన్నారు. హైదరాబాద్– కిటాక్యూషు రెండు నగరాల మధ్య విమాన ప్రయాణ ఏర్పాటు చేయాలనే అంశం ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో జపనీస్ భాషా పాఠశాల ఏర్పాటు చేసే ప్రతిపాదనను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. జపాన్‌లో యువ శక్తి అవసరం ఎక్కువగా ఉందని, మన యువతకు జపనీస్ భాషపై నైపుణ్యం కలిగిస్తే, అంతర్జాతీయంగా వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధి బృందం మురాసాకి పునరుజ్జీవన ప్రాజెక్టును సందర్శించింది. ఈ నది, పరిశుభ్రమైన నదీతీరంగా మారిన తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
21-04-2025


# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం..

- తెలంగాణ సమాజంలో ధనిక, పేద అంతరాన్ని తొలగించింది
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ
- లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకమని, దేశంలోనే మరెక్కడా ఈ తరహా కార్యక్రమం అమలు చేయడం లేదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీస్ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ హర్షం వెలిబుచ్చారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం తెలంగాణ సమాజంలో ధనిక, పేద అంతరాన్ని దూరం చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 17వ డివిజన్లో గల దుబ్బ అభయహస్తం కాలనీలో సన్నబియ్యం లబ్ధిదారులతో కలిసి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహపంక్తి భోజనం చేశారు. స్థానికులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుండడం పట్ల లబ్ధిదారులు ఈ సందర్భంగా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో ఇదివరకు దొడ్డు బియ్యంతో వండిన భోజనం టిఫిన్ లో పెట్టి ఇచ్చేవారమని, దీంతో వారు సన్నబియ్యం తినే పిల్లలతో కలిసి బడిలో భోజనం చేసేందుకు ఒకింత ఇబ్బంది పడేవారని స్థానిక మహిళలు మంజుల, రాజశ్రీ, నసీం తదితరులు ప్రభుత్వ సలహాదారు దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందిస్తుండడంతో తమ పిల్లలు కూడా బడులలో ఆర్థిక పలుకుబడి కలిగిన కుటుంబాల పిల్లలతో కలిసి సంతోషంగా భోజనం చేస్తున్నారని హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ.., పేద, సామాన్య ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపు నిండా భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ప్రతీ నెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తోందని అన్నారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే రేషన్ కార్డులు కలిగిన 4,02,154 కుటుంబాలలోని 13,10,012 మంది సభ్యులకు ప్రతీ నెల 8248.076 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. ఆర్థిక స్థితిమంతులతో సమానంగా తాము కూడా సన్న బియ్యంతో భోజనం చేస్తున్నామని పేద కుటుంబాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, వారి ముఖాలపై చిరునవ్వు కనిపిస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీ విషయమై ప్రతిపక్ష పార్టీ నాయకులు కేంద్రం నిధులు సమకూరుస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని షబ్బీర్ అలీ ఆక్షేపించారు. అదే నిజమైతే ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సన్నబియ్యం ఎందుకు పంపిణీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. పన్నుల రూపంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి చెల్లిస్తున్న దానిలో, కేవలం 42 శాతం నిధులను మాత్రమే తిరిగి కేంద్రం తెలంగాణకు కేటాయిస్తోందని అన్నారు. అన్ని దక్షిణాది రాష్ట్రాలకు కూడా ఇదే తరహాలో నిధుల కేటాయింపులు జరుగుతున్నాయని తెలిపారు. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలకు మాత్రం వారు చెల్లిస్తున్న పన్నులకు కేంద్రం మరింత అదనంగా నిధులను జోడిస్తూ కేటాయింపులు చేస్తోందని అన్నారు. ప్రజలు వాస్తవాలు గమనించాలని ఆయన కోరారు. ఎవరెన్ని మాట్లాడినా సన్నబియ్యం పంపిణీతో తెలంగాణాలో ధనిక కుటుంబాల వారితో సమానంగా పేద కుటుంబాలు కూడా సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారని, వారి ఆత్మగౌరవం ఇనుమడించిందని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం తనకు కూడా ఎంతో సంతృప్తిని కలిగించిందని అన్నారు. ఆయన వెంట రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధి పార్థసారథి తదితరులు ఉన్నారు.

## కొండేటి సుప్రియను సన్మానించిన అంబేద్కర్ సంఘం నాయకులు



వర్ధన్నపేట,20ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:

కొండేటి సుప్రియను అంబేద్కర్ సంఘం నాయకులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్ లు శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుప్రియ హైదరాబాద్ లోని చైతన్య (డ్రీండు) యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తూ ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ లో గోల్డ్ మెడల్ సాధించి, వర్ధన్నపేట ఖ్యాతిని, తల్లిదండ్రుల పేరును నిలపెట్టినందుకు సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేసి, సుప్రియను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుప్రియ తల్లిదండ్రులు డా.కొండేటి శ్రీను-సుజాత, తోబుట్టువులు శ్రీకర్, సుస్మిత, జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణచందర్ సేవలకు సేవారత్న అవార్డు ప్రదానం

హైదరాబాద్,20ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:




వరంగల్ నివాసి సాదుల పూర్ణచందర్ ప్రజల హక్కులకై చేసిన సేవలకు గుర్తింపుగా ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జాతీయ అధ్యక్షుడు కొంపల్లి సత్యనారాయణ గుప్తా చేతుల మీదుగా సేవారత్న అవార్డును ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత నాలుగు సంవత్సరాలుగా వరంగల్ జిల్లాలో పేదప్రజల హక్కులకై చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డు అందించినందుకు పూర్ణచందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి కమలాకర్, శ్రీరామ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ..!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యం వెంకన్న గౌడ్ తండ్రి ముత్యం బిక్షం గౌడ్ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎంపీ మాలోత్ కవిత, మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వారి నివాసానికి చేరుకొని బిక్షం గౌడ్ భౌతికాయనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంతిమయాత్రలో శంకర్ నాయక్, మాలోత్ కవిత పాడె మోశరు.ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, రాంసింగ్, ధారాసింగ్, వల్లూరి చెన్నారెడ్డి, బొమ్మకంటి వెంకట్ గౌడ్, బొడ శ్రీను నాయక్, మన్య ప్యాట్నీ,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..!



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలోని జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో 2005 - 2006వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు చిన్నగూడూరు హైస్కూల్ ఆవరణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నాటి గురువులు నారాయణ, యాదగిరి, సోమయ్య, సోమనర్సయ్య, ఉమారాణి, మాధవచారి, శంకర్, ప్రసాద్ నరేందర్ లను పూలాభిషేకంతో స్వాగతం పలికి, సరస్వతి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి సత్కరించి, గురువులకు సన్మానం చేశారు. ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకొని వారి యొక్క అనుభవాలను,ఒకరి కొకరుగా చెప్పుకొని ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాలలో పాఠాలు బోధించిన ఉపాధ్యాయు ని ఉపాధ్యాయులను పూలమాల శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ, యాదగిరి, సోమయ్య, సోమనర్సయ్య, ఉమారాణి, మాధవచారి, శంకర్, ప్రసాద్ నరేందర్, పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు జక్కి నాగేశ్వర్, విద్యార్థులు మహేష్, విజయ్, సతీష్, నరేష్ సురేష్, జీవన్, సోమన్న, హేమంత్, సుధాకర్, స్వాతి, అనిత, అజీమా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త- బోనకల్



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది. కేక్ కటింగ్ చేసి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనే తనదైన ముద్ర వేసుకున్న విజనరీ లీడర్, గొప్ప దార్శనీయుడు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, అమరావతి సృష్టికర్త, 40 సంవత్సరాల రాజకీయ ఉద్దండుడు, నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, తెలుగు రాష్ట్రాలకు తన సుపరిపాలన అందిస్తూ, ప్రపంచ దేశాలలో కూడా తెలుగువారి స్థానాన్ని పటిష్టపరిచేలాగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నందమూరి సత్యనారాయణ, మైనేని రవికుమార్, మరీదు బరకయ్య, గంగుల శ్రీనివాసరావు,ఏసుపోగు నాగేశ్వరావు, తూము పురుషోత్తం మండేపూడి గోర్కే, సాధినేని సీతారామకృష్ణ,బంధం రంగయ్య, సంద్ర ప్రసాద్, యనమద్ది యాదయ్య రావూరి మంగయ్య మామిళ్ళ నరసింహారావు, బండి రామారావు,వనమా హరిబాబు, గుడారి వెంకయ్య, దుగ్గి భద్రయ్య, మామిళ్ళ కొండల రావు, గుడిపూడి అప్పారావు, తాత శ్రీనివాసరావు, మోదేపల్లి శ్రీనివాసరావు, కోట గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేర నిరూపణలో కీలకంగా సీసీ కెమెరాలు

### బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నేర నిరూపణలో సీసీ కెమెరాలు చాలా కీలకంగా పనిచేస్తాయని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా పోలీసులు సీసీ కెమెరాల ఉపయోగం, అవసరం పై అవగాహన కల్పించగా, పట్టణంలోని పట్టణంలోని ప్రాణహిత కాలనీ(షిర్కే)లో కాలనీ వాసుల సహకారంతో కాలనీలో 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటిని శనివారం బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిపి ఏ రవికుమార్ మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని తెలిపారు. సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల సహాయంతో కేసులు ఛేధించడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు లేని కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వారికి పోలీస్ శాఖ సహకారం ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన కాలనీవాసులను ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు కాలనీ వాసులను సన్మానించి, మిగతా కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది , కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తుతెలియని యాచకుడు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



చికిత్స పొందుతూ గుర్తు తెలియని యాచకుడు మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన ప్రకారము వివరాలు ఇలా ఉన్నాయి. మాక్లూర్ మండలం మామడిపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తి బిక్షాటన చేస్తూ, గత మూడు రోజులుగా గ్రామంలోని ఆలయంలో అనారోగ్యంతో బాధపడుతుండగా, గమనించిన గ్రామస్తులు, చికిత్స నిమిత్తం నిజాంబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. యాచకుడు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడని మాక్లూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## వర్ధన్నపేట కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలిగా మరుపట్ల అరుణ

### నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు

వర్ధన్నపేట,ఏప్రిల్ 20,టైమ్స్ ఆఫ్ వార్త:



వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు నివాస క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నూతనంగా నియమితులైన వరంగల్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కర్ర మాలతి-శ్రీనివాస్ రెడ్డి, వర్ధన్నపేట మహిళ అధ్యక్షురాలు మరుపట్ల అరుణ-సాయికుమార్ లకు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కరణగంటి పార్వతమ్మతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు నియామక పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే నియమితులైన సభ్యులను శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...మీకు ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తూ పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్లా యకాంతం తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభ సిద్ధం

### ఎడ్ల బండ్లలో బయల్దేరిన సూర్యాపేట రైతులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

వరంగల్ లో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్ళడానికి ఎడ్ల బండ్లతో సిద్ధమవుతున్న సూర్యాపేట రైతులు బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మేముసైతం అంటున్న రైతన్నలు.కెసిఆర్ మాటలు వినాలని.. కొండంత అభిమానంతో మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సారథ్యంలో స్వచ్ఛందంగా వెళతామంటున్న రైతులు..కెసిఆర్ సారును కలవాలి.. మా గోడు వెళ్ళబుచ్చుకోవాలి..గత పదేండ్లు బిఆర్ఎస్ పాలనలో ఆనందంగా వున్నాం అని అన్నారు. అన్నిరంగాలతో పాటు రైతంగాన్ని కెసిఆర్ కంటికి రెప్పలా కాపాడుకున్నాడు. మా జగదీష్ రెడ్డి కాళేశ్వరం నీళ్లతో ఎండిన చెరువులు నింపి సూర్యాపేటను సస్యశ్యామలం చేసిండు.. మండువేసవిలో ఎండిన చెరువులు అలుగులు పోసినాయి. పంటలు బాగా పండినాయి.. అప్పులు తీర్చుకున్నాం.. నాలుగు పైసలు చేతుల పట్టుకున్నాం.గత పదేండ్లు కెసిఆర్ పాలనలో వలసలు ఆగి.. ఇతర రాష్టాలనుంచే ఇక్కడికే వలసలు వచ్చే పరిస్థితి వుండేది అని అన్నారు. ఇప్పుడు నీళ్లులేక పంటలు సరిగా పండక మళ్ళీ రైతులు కూలి పనుల కోసం వలసపోయే పరిస్థితి వచ్చింది అని అన్నారు.కాంగ్రెస్, రేవంత్ మాయమాటలకు మోసపోయి గోసపడుతున్నాం.ఈ కాంగ్రెస్ వచ్చినాకనించి ఏడాదిన్నర పాలనలోనే ఇంత కరువు వచ్చింది. నీళ్లులేక పొలాలు ఎండిపోయినయి.. చేతికొచ్చిన కాస్త పంటకు మద్దతు దరలేకుండా పోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు.